www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 4 ఫిబ్రవరి 2025 5 తూర్పుగోదావరి

ఆసుపత్రికి ఆక్సిజన్ యూనిట్ వితరణ

సీతానగరం : సోమవారం పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన ప్రముఖ సినీ దర్శకుడు యనమదల కాశీవిశ్వనాథ్ సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆక్సిజన్ యూనిట్‌ను వితరణగా ఇచ్చారు. సీతానగరం పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ ఎవికె.చైతన్య, డాక్టర్ ఎన్.రాజుకు ఈ యూనిట్‌ను ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు మండ రాంబాబు, వి,గంగరాజు, జె.రాంబాబు, ఎంపిహెచ్ఇఒ వైఎస్.రాయుడు, ఎంఎల్‌పిహెచ్ రత్నకుమారి, ఎఎన్ఎం పద్మ జ్యోతి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట ఏదీ?

- గతేడాది 697 ప్రమాదాలు, 282 మంది మృతి
- మృతుల్లో ఎక్కువ మంది యువతే
- హెల్మెట్ లేకపోవడంతోనే మరణాలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు భయాందోళనకు గురి చేస్తున్నాయి. అతి వేగం, నిర్లక్ష్యం ప్రమాదాలకు కారణమవుతున్నాయి. మరోవైపు మైనర్లు హద్దు మీరి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఎదుటి వారి ప్రాణాలకు హాని తలపెడుతున్నారు. అతివేగంగా వాహనాలు నడపడంతో రోడ్డు ప్రమాదాల సంఖ్య ఏటేటా భారీగా పెరిగిపోతోంది. రవాణా, పోలీసు శాఖల అధికారులు అవగాహనా కార్యక్రమాలు చేపట్టినా పరిస్థితిలో మార్పు ఉండటం లేదు. గతేడాది అమల్లోకి వచ్చిన చట్టాలు మరింత కఠినతరం చేసినా పరిస్థితిలో మాత్రం మార్పు రావట్లేదు.

జిల్లాలో 7 లక్షలకు పైగా వాహనాలు

జిల్లాలో మొత్తం 7,85,000 వాహనాలున్నాయి. వాటిలో

ద్విచక్రవాహనాలు 5.52 లక్షలకు పైగా ఉన్నాయి. ఈ వాహనాలను అత్యధిక మంది యువతే వినియోగిస్తున్నారు. అత్యధిక ప్రమాదాలు ద్విచక్ర వాహనాల వలనే సంభవిస్తున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయినవారు, అంగవైకల్యం పొందిన వారిలో ఎక్కువ మంది యువతే ఉన్నారు. హెల్మెట్ తప్పనిసరి నిబంధన అమలుకు నోచుకోకపోవటంతో చిన్నపాటి ప్రమాదాలలో సైతం మరణాలు నమోదు అవుతున్నాయి. నూటికి 90కిపైగా హెల్మెట్ లేకపోవడం వల్లే రోడ్డు ప్రమాదాల్లో మరణాలు సంభవించాయి. దీనికితోటు ట్రిబుల్ రైడింగ్ కూడా ప్రమాదాలకు కారణంగా ఉన్నాయి.

నిబంధనలు కఠినతరం

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రహదారి భద్రతా చట్టాలు మరింత కఠినతరం అయ్యాయి. జరిమానాలు కూడా రెండింతలయ్యాయి. రెడ్ లైట్ ఉల్లంఘనకు జరిమానా: రూ.100 నుంచి ప్రస్తుతం రూ.500కు చేరింది. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్‌కు రూ.500 నుంచి ప్రస్తుత జరిమానా: రూ.5,000కు చేరింది. అతి వేగానికి జరిమానా: రూ.400 నుంచి రూ.1000కు చేరింది. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు రూ.2000 నుంచి జరిమానా: రూ.10,000కు చేరింది. రేసింగ్, స్పీడింగ్‌కు రూ.500 నుంచి రూ.5000కు చేరింది.హెల్మెట్ ధరించకపోవడం జరిమానా: రూ.100 నుంచి రూ.1000కు చేరింది. మూడు నెలల పాటు లైసెన్సును రద్దు చేయనున్నారు. సీట్‌బెల్ట్ ధరించనికి వారికి రూ.100 నుంచి జరిమానా రూ.1000కి చేరింది. బైక్‌పై ట్రిపుల్ రైడింగ్‌కు రూ.1,200, ఇన్సూరెన్స్ లేకుండా డ్రైవింగ్‌కు రూ.2,000 చొప్పున జరిమానా విధిస్తున్నారు.

హద్దు మీరుతున్న మైనర్లు

ఇటీవల కాలంలో జరిగిన పలు రోడ్డు ప్రమాదాలకు మైనర్లే కావడం ఆందోళనకు గురి చేస్తుంది. 18 ఏళ్లలోపు కలిగిన పిల్లలు ఈ వయసులో చదువు, ఆటలకే పరిమితం కావాల్సిన వీరు వయసుకు మించిన పనులు చేస్తున్నారు.. రోడ్లమీద బైకులతో హల్ చల్.చేస్తున్నారు. వేగంగా దూసుకు పోతూ ఆనందపడుతున్నారు. ఈసమయంలో బైకులు అదుపుతప్పి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. క్షణాల్లో వారి ఆనందం కాస్త ఆవిరవుతుంది. ఇలాంటి ప్రమాదాల్లో వీరే కాదు. ఎదుటి వ్యక్తుల ప్రాణాలకు ప్రమాదం జరుగుతోంది. ఇటీవల జిల్లా కేంద్రంలో ఇదే జరిగింది. మైనర్ బాలుడు తన తండ్రి టు వీలర్ తీసుకుని స్నేహితులతో కలిసి వేగంగా దూరుకుపోయాడు. వచ్చీరాని డ్రైవింగ్‌తో మరో వాహనాన్ని బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఈ బాలుడితో పాటు ఎదుటి వాహనంపై ఉన్న ఇద్దరికీ గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో మైనర్ల పట్ల పోలీసులు సీరియస్ గానే స్పందిస్తున్నారు.మైనర్లతో పాటు వారికి వాహనాలు ఇచ్చిన పెద్దలపైనా కేసులు సమోదు చేస్తున్నారు.

జిల్లాలో మూడేళ్లలో జరిగిన ప్రమాదాలు

సంవత్సరం	ప్రమాదాలు	మృతులు	క్షతగాత్రులు
2022	926	320	962
2023	852	336	856
2024	697	282	620

విద్యుత్ శాఖ క్షేత్రస్థాయి అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

సోలార్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

సోలార్ విద్యుత్ ఉత్పత్తి తద్వారా వినియోగదారులకు చేకూరే ప్రయోజనం వివరించి యూనిట్స్ స్థాపన కోసం కృషి చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎపి ట్రాన్స్‌కో క్షేత్ర స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించే లక్ష్యంతో సోలార్ విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేయడంపై దృష్టి సారించాలన్నారు. విద్యుత్ ఉత్పత్తి విధానంలో గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించే దిశగా క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు ఎక్కువ విద్యుత్ వినియోగం చేసే వినియోగదారుల జాబితా సిద్ధం చేసుకోవాలన్నారు. వాటికి అనుగుణంగా ఆయా వినియోగదారుల గృహాలను సందర్శించి అవగాహన కల్పించాలన్నారు. యూనిట్స్ స్థాపన నేపథ్యంలో మార్గదర్శకాలను సమగ్రంగా వివరించాలన్నారు. విద్యుత్ శాఖ క్షేత్ర స్థాయి అధికారులకు, సిబ్బందికి 2 వేల యూనిట్ల, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ వెయ్య యూనిట్స్ ఏర్పాటు చేయాలని, ఆ మేరకు మండలాల వారీగా లక్ష్యాలను నిర్ణయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ కె.తిలక్‌కుమార్, డిఆర్‌డిఎ పీడీ ఎస్‌వివిఎస్.మూర్తి, ఇఇలు ఎన్.సామ్యూల్, వై.డేవిడ్, వై.నారాయణ అప్పారావు, డి.శ్రీధర్‌వర్మ, ఎఇలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రాథమిక విద్య అత్యంత కీలకం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విద్యార్థి దశలో ప్రాథమిక పాఠశాల విద్య అత్యంత కీలకమైందని జిల్లా పాఠశాల విద్యా శాఖాధికారి కంది వాసుదేవరావు అన్నారు. సోమవారం శాటిలైట్ సిటీ, మండల పరిషత్ నెంబర్ -2 ప్రాథమిక పాఠశాలలను ఆయన సందర్శించారు. అన్ని తరగతుల రోలు హాజరు పరిశీలించారు. విద్యార్థులతో పాఠాలను చదివించి, ప్రశ్నలు అడిగారు. వర్క్ బుక్స్‌ను పరిశీలించి సూచనలు చేశారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపైన వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆయన వెంట హెచ్ఎం కెవి.రమణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

విద్యార్థులతో పాఠాలు చదివిస్తున్న డిఇఒ వాసుదేవరావు

ప్రజల భాగస్వామ్యంతోనే నేరాల నియంత్రణ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

నేరాల నియంత్రణలో ప్రజలు బాధ్యతతో భాగస్వాములు కావాలని ఎస్ఐ జి.శ్రీనివాసరావు సూచించారు. సోమవారం తాడిపర్రులో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ, పోస్టులు పెట్టడం నేరమన్నారు. రానున్న వేసవి దష్ట్యా ప్రజలు ఎక్కువగా బయట ప్రదేశాలకు వెళ్తుంటారన్నారు. ఆ సమయంలో ఇంటి తాళాలు భద్రంగా వేసుకుని, విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. కుటుంబ సమేతంగా బయట ప్రదేశాలకు వెళుతున్నప్పుడు ఇంటి యజమానులు సాధ్యమైనంత వరకు పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలన్నారు. గృహ యజమానులు ఇళ్లకు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శ్రీనివాసరావు

సామూహిక అక్షరాభ్యాసం

ప్రజాశక్తి- కడియం

మండలంలోని మురమండలో గల శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో వసంత పంచమిని పురస్కరించుకుని సోమవారం 50 మంది చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం విజయవాడ సమితి ప్రాంత కార్యదర్శి కొసనం జగదీష్ పాల్గొన్నారు. సర్పంచ్ అయినవిల్లి రుక్మిణి, పాఠశాల అధ్యక్షులు గారపాటి రామకృష్ణ ,అయినవిల్లి వెంకటేశ్వర్లు, గుణ్ణం సతీష్, దొంతం శెట్టి సాంబశివరావు, చెరుకూరి హరే రామ్ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదువుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లపూడి

ప్రతి విద్యార్థీ చిన్నతనం నుంచి క్రమశిక్షణ చదువుకోవాలని మండల గణాంక అధికారి జోడాల వెంకటేశ్వరరావు అన్నారు. గజ్జరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులు 40 మందికి సోమవారం ఆయన అల్పాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జోడాల మాట్లాడుతూ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు. స్టడీమెటీరియల్‌ను సమగ్రంగా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు హెచ్ఎం మోహన్ మాట్లాడుతూ విద్యా ర్థులకు అవసరమైన సాయం అందిస్తున్న జోడాల సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోచవరం గ్రామ రెవెన్యూ సహాయకుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'రేడియో కెమిస్ట్రీ' జాతీయ వర్క్‌షాప్ ప్రారంభం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్థానిన ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం, ముంబైలోని బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ న్యూక్లియర్ కెమిస్ట్స్ అండ్ అలైడ్ సైంటిస్ట్స్ సహకారంతో 'రేడియోకెమిస్ట్రీ మరియు రేడియో ఐసోటోప్‌ల అనువర్తనాలు' అనే అంశంపై ఐదు రోజుల జాతీయ వర్క్‌షాప్ సోమవారం ప్రారంభమైంది. ఈ వర్క్‌షాప్‌ను ముంబైలోని బార్క్ రేడియోకెమిస్ట్రీ విభాగం, రేడియోకెమిస్ట్రీ అండ్ ఐసోటోప్ గ్రూప్ మాజీ డైరెక్టర్, సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ పికె.మోహపాత్ర ప్రారంభించారు. 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ ఎట్ గ్లాన్స్ : శాంతియుత అణుశక్తి ఉపయోగాలు' అనే అంశంపై మోహన్‌పాత్ర మాట్లాడారు. ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, ఆహార భద్రత, ఇంధన ఉత్పత్తి మరియు పర్యావరణ స్థిరత్వంలో అణు శాస్త్రం పాత్రను ఆయన వివరించారు. ఆధునిక సమాజంలో దాని కీలకమైన అనువర్తనాలను వివరించారు . ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ న్యూక్లియర్ కెమిస్ట్స్ అండ్ అలైడ్ సైంటిస్ట్స్ కన్వీనర్ డాక్టర్ పిఎస్. రామాంజనేయులు అణు శాస్త్రం యొక్క సామాజిక ప్రయోజనాలను చర్చించారు, అణు శాస్త్రానికి సంబంధించిన శాస్త్రీయ స్వభావాన్ని పెంపొందించడం, రోజువారీ జీవితంలో అణు వికిరణం యొక్క సానుకూల అంశాల గురించి అవగాహన కల్పించారు. సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ సబ్యసాచిపాత్ర, రేడియోధార్మిక క్షయం, పదార్థంతో రేడియేషన్ పరస్పర చర్యపై మాట్లాడారు. ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర, భౌతిక శాస్త్ర విభాగం అధిపతి కోమల లక్ష్మి, వర్క్‌షాప్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బి.గౌరినాయుడు పాల్గొన్నారు. తొలుత ప్రిన్సిపల్ రామచంద్ర మాట్లాడారు. ఫిబ్రవరి 3 నుంచి 7వరకూ ఈ వర్క్‌షాపు జరుగుతుందన్నారు. రేడియోధార్మిక క్షయం, అణు నిర్మాణం, స్థిరత్వం, గుర్తింపు పద్ధతులు, అణుశక్తి శాఖలో కెరీర్ అవకాశాలు వంటి కీలక అంశాలపై వక్తలు మాట్లాడతారన్నారు. విద్యుత్ ఉత్పత్తి, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, ఆహార భద్రత, పరిశ్రమ వంటి రంగాల్లో అణుశక్తి యొక్క శాంతియుత అనువర్తనాలపై కూడా చర్చలు ఉంటాయన్నారు. రేడియోకెమిస్ట్రీ, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమ, పర్యావరణ శాస్త్రాల్లో రేడియో ఐసోటోప్‌ల విభిన్న అనువర్తనాలపై సమగ్ర అవగాహన కల్పించడమే దీని లక్ష్యమన్నారు. అణు శాస్త్రంపై ఉన్న అపోహలను తొలగించడం వర్కుషాపు ప్రధాన లక్ష్యమన్నారు. రోజువారీ సెషన్లలో ఉదయం మూడు నుంచి నాలుగు ఉపన్యాసాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం ప్రయోగాత్మక సెషన్‌లు ఉంటాయన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

జాతీయ వర్క్‌షాపులో ప్రారంభోపన్యాసం చేస్తున్న ప్రిన్సిపల్ రామచంద్ర

రీసర్వే అవకతవకలపై విచారణ జరిపించాలి

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని కమరాజుపేట గ్రామపంచాయతీ పరిధి శివరాం పట్నం గ్రామంలో నిర్వహించిన రీ సర్వేలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి, సాగుదారుల పేర్లను భూమి రికార్డుల్లో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, సాగుదారులకే పట్టాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరంజనేయులు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. సుమారు రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. తహశీల్దార్ సాయిప్రసాద్ ఆందోళనకారుల నుంచి వినతి పత్రం స్వీకరించి మాట్లాడారు. సమగ్ర విచారణ జరిపించి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ శివరామపట్నంలో గల సర్వేనెంబర్ 4/1,34/1,35/2సి,36/2ఎలో 36 ఎకరాల 39 సెంట్లు సీలింగ్ భూమిని అదే గ్రామానికి చెందిన పేదలు 20 ఏళ్లుగా సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారన్నారన్నారు. గతేడాది జరిగిన రీ సర్వేలో వేరేవారి పేర్లన నమోదు చేశారన్నారు. తక్షణమే ఈ అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.రాజబాబు,బి.రమేష్, కె.రామలింగేశ్వరరావు, డి.సురేష్, జాన్, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్ పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో సాగో తోటను పరిశీలిస్తున్న ఉద్యాన శాఖ అధికారి, విద్యార్థులు

కోకో సాగుపై అవగాహన

ప్రజాశక్తి - చాగల్లు

కోకో సాగు, పంట కోత అనంతరం చర్యలపై నేలటూరులో సోమవారం కంటిపూడి అచ్యుతరామారావు వ్యవసాయ క్షేత్రంలో ఉద్యాన శాఖ వారి ఆధ్వర్యంలో అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి బి.సుజాతకుమారి మాట్లాడారు. అధికారుల సూచనలు సలహాలు తీసుకుంటే కోకోలో అధికలాభాలు పొందొచ్చన్నారు. బెంగళూరు ఐఐపిఎం డాక్టర్ డి.నబిర్‌సూల్ మొన్సల్ కంపెనీ సిబ్బంది కోకో తోటను పరిశీలించారు. రైతుల అనుభవాలను తెలుసుకున్నారు. ధరల విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించారు. కొవ్వూరు ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ కొబ్బరి, పామాయిల్ లాంటి తోటల్లో అంతర పంటగా కోకోను వేసుకుంటే మేలైన దిగుబడి, అధిక ఆదాయం పొందొచ్చన్నారు. సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. మండెల్స్ కంపెనీ మేనేజర్ విజయ్‌కుమార్ కోకో గింజల నాణ్యత పెంచుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ముళ్లపూడి మురళి, జి.శ్యామ్, ఎం.శ్రీనివాస్, జి.లక్ష్మీనారాయణ, ఎ.సుభాష్ ఉద్యాన శాఖ సిబ్బంది దీప్తి, రాజేష్, యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

దాడి ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి - సీతానగరం

మిర్తిపాడు దాడి ఘటన దోషులను కఠినంగా శిక్షించాలని సోమవారం సీతానగరం పోలీసులను రాజానగరం ఎంఎల్‌ఎ బత్తుల బలరామకృష్ణ ఆదేశించారు. ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో బిసి సామాజికి తరగతికి చెందిన నలుగురు యువకులు అటుగా వెళ్తున్న ఎస్‌సి యువకుడిని అవహేళన చేస్తూ మాట్లాడారు. దీంతో వివాదం చోటు చేసుకుంది. దీంతో దళిత యువకునిపై వారు దాడికి దిగారు. అనంతరం దళితుల యువకులు కొంది అక్కడికి చేరుకోవడంతో ఇరుగ్రూపుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఇరుగ్రూపులకు చెందిన వారు గాయపడ్డారు. దీంతో గ్రామంలో ఆదివారం రాత్రి నుంచి పోలిస్‌పికెట్ ఏర్పాటు చేశారు. ఇరుగ్రూపులపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు. దాడి ఘటనలో గాయాలపాలైన భాదిత కుటుంబాలను ఎంఎల్‌ఎ పరామర్శించారు. ఈ దాడి వెనుక ఉన్న దోషులను వెంటనే అదుపులోకి తీసుకుని, వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఆయన వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కార్టూ'నిజం'



చర్మవ్యాధికి గురవుతున్న వీధికుక్కలు

జనావాసాల మధ్యనే సంచారం

అయినా పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలో వీధికుక్కల్లో సగానికిపైగా చర్మవ్యాధితో బాధపడుతున్నాయి. ఇవి ఆవాసప్రాంతాల్లోనే తిరగడంతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. బొచ్చు అంతా ఊడిపోయి గజ్జిపట్టినట్టు కనిపిస్తున్నాయి. కొన్ని కుక్కలు ఇళ్లల్లోకి సైతం వచ్చేడంతో ఎప్పుడు ఏ రోగం వస్తుందోనని ప్రజలు ఆందోళన పడుతున్నారు. చిన్నారులు పట్టుకుంటే ఏమవుతుందోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి పది కుక్కల్లో ఐదారు వరకూ ఇలాగే ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. చర్మవ్యాధితో బాధపడుతూ కొన్ని కుక్కలు మృత్యువాత పడుతున్నాయని వారంటున్నారు.

దీనిపై పశువైద్యులు డాక్టర్ యు.ముఖేష్ మాట్లాడుతూ ప్రస్తుతం కుక్కలు అలర్జీతో బాధపడుతున్నాయన్నారు. పర్యావరణ కాలుష్యం, కుళ్లిన ఆహార పదార్థాలు తినడం కారణంగా, వాతావరణంలో మార్పులు కారణంగా చర్మవ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. అలాగే కొన్ని మొక్కల పుప్పొడి, ధూళి తదితరాల వాటి వల్లకూడా చర్మవ్యాధులు వస్తాయన్నారు. రేడియేషన్ వల్ల కుక్కలకు చర్మవ్యాధులు వస్తున్నాయనడానికి ఎటువంటి శాస్త్రీయమైన ఆధారాలు లేవన్నారు. అయితే, అధిక రేడియేషన్‌కి గురైనప్పుడు చర్మానికి నష్టం, రోగనిరోధక శక్తి తగ్గిపోవడం, కేన్సర్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం కుక్కలు జుట్టురాలిపోవడం, దద్దుర్లు, కూర్పు వంటి వాటితో బాధపడుతున్నాయన్నారు. కాలుష్యం, పీడలు లేదా పోషకాహార లోపం వలన ఇవి వస్తాయన్నారు. పంచాయతీ సిబ్బంది అలర్జీకి గురైన కుక్కలను పట్టుకుని తీసుకొస్తే వాటికి చికిత్స అందిస్తామన్నారు.

చర్మవ్యాధితో బాధపడుతున్న శునకం

వీధి కుక్కల నుంచి కాపాడాలి

మండలంలో కుక్కల నుంచి కాపాడాలి. ఇటీవల ఇవి వింత రోగాలబారిన పడ్డాయి. బొచ్చు అంతా ఊడిపోయి గజ్జి వచ్చినట్టు కనిపిస్తు న్నాయి. అవి ప్రజల మధ్యనే తిరుగుతుండటంతో చర్మవ్యాధుల సోకుతాయని భయంగా ఉంది. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి.

- ఇంటి శంకరం, చాగల్లు

పలువురు జనసేనలో చేరిక

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలో వెదుళ్లపల్లి గ్రామానికి చెందిన సొసైటీ మాజీ అధ్యక్షులు తన్నీరు త్రిమూర్తులు, సీనియర్ నాయకులు, మాజీ వార్డ్ మెంబర్లు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం జనసేన పార్టీలో చేరారు. ఎంఎల్‌ఎ బత్తుల వారికి కండువాలు కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరినట్టు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో తన్నీరు చిన్నికృష్ణ, తన్నీరు నాగేశ్వరరావు, తన్నీరు శ్రీనివాసరావు, తన్నీరు మోహనరావు, తన్నీరు మురళీమోహన్, జిత్తుగ చిట్టిబాబు, కొండేటి సూరిబాబు, చిలువూరి నాగేశ్వరరావు, అల్లాటి సత్యనారాయణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేనలో చేరిన నాయకులతో ఎంఎల్ బత్తుల

నేరాలు ఘోరాలు

గడ్డి మందు తాగిన మహిళ మృతి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

వరకట్న వేధింపులు భరించలేక గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళ ఆదివారం ఆమె ఆరోగ్యం విషమించి మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని దుర్గాడ గ్రామానికి చెందిన శివకోటి బేబీరాణి(34) భర్త రాజు, అత్త ధనలక్ష్మి, మరిది శ్రీను అదనపు కట్నం తెమ్మని ఆమెను శారీరకంగ, మానసికంగా వేధించేవారు. దీంతో ఆమె గత నెల 20వ తేదీన ఇంటి వద్ద గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను తల్లిదండ్రులు పిఠాపురం ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక వైద్యం అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. నాటి నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె ఆరోగ్యం ఆదివారం అర్ధరాత్రి విషమించడంతో మృతి చెందింది. మృతిరాలి తల్లి రమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

పురుగు మందు తాగి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

వివాహిత అదృశ్యం కేసులో పోలీసులు ఇబ్బందులు గురి చేయడంతో ఒక వ్యక్తి పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలివి. మండలంలోని గేదెల్లంకకు చెందిన నిమ్మన శివ నాగ కృష్ణ (32) భార్య సాయి రేవతి, తల్లిదండ్రులు వెంకటరమణ శేషగిరిరావుతో కలిసి హైదరాబాద్ ఎల్‌బి.నగర్‌లో జ్యూస్ షాప్ పెట్టుకుని జీవనం సాగిస్తున్నాడు. అక్కడ ఒక వివాహిత అదృశ్యం కావడం వెనుక శివనాగకృష్ణ ప్రమేయం ఉందని పోలీసులు వేధించడంతో మనస్తాపం చెందాడు. శివనాగకృష్ణ శనివారం హైదరాబాదు నుండి స్వగ్రామం వచ్చి పురుగ మందు తాగి అపస్మారక స్థితికి వెళ్లిపోయాడు. గుర్తించిన బంధువులు హుటాహుటిన కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందాడు. ఎస్‌ఐ డి.జ్వాలాసాగర్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని ఉండూరులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ద్రాక్షరామ ఎస్‌ఐ లక్ష్మణ్ తెలిపారు. సోమవారం తమకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు గ్రామంలోని అందే చక్రధర్ రావు వద్ద నుంచి 38 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్‌ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - నల్లజర్ల

మండలం సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పోతవరం గ్రామానికి చెందిన తానేటి హరిచ్చంద్రప్రసాద్(24) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హరిచంద్రప్రసాద్ తన ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్నాడు. ముందు వెళుతున్న ట్రాక్టర్‌ను తప్పించబోయి ఎదురుగా వస్తున్న వ్యాన్‌ను ఢీకొట్టి పడిపోయాడు. వెనక వస్తున్న ట్రాక్టర్ అతని పైనుంచి వెళ్లిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. రెండు వాహనాల డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు. మృతినికి నాలుగు నెలల క్రితమే వివాహం అయ్యింది. భార్య చిన్నారి రోదిస్తున్న తీరు అందరినీ కంటతడి పెట్టించింది.

అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న శ్రీవకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి సోమవారం మండపేటకు చెందిన మేకా సత్య సాయి కాశీ వినయ్, కుటుంబ సభ్యులు రూ.లక్షా 1,116 విరాళాన్ని ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్ రావుకు అందజేశారు. వీరికి స్వామివారి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటాన్ని అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి అభిమాని యాత్ర ప్రారంభం

ప్రజాశక్తి-కె.గంగవరం

ఒక అభిమాని సుందరపల్లి నుంచి తిరుమల వరకు 600 కిలోమీటర్ల పాదయాత్రను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ప్రారంభించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో సుభాష్ విజయం సాధించాలని మొక్కుకున్న సుందరపల్లి గ్రామానికి చెందిన రంకిరెడ్డి మణికంఠ తిరుమల దర్శనానికి ఈ పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తో పాటు గ్రామ టిడిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా రజకుల బల్లల పండుగ

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

రజకులు తమ ఆచారమైన బల్లల పండుగను సోమవారం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని అంగరలో గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వార్లను గ్రామ వీధుల్లో గారడీలు, డప్పు వాయిద్యాలతో బాణాసంచా నడుమ ఊరేగింపు జరిపారు. అనంతరం కాలువ వద్ద రజకులు నిమజ్జం నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం పెద్దలు మాట్లాడుతూ దేశంలో అనేక కులాలు జాతులు ఉన్నప్పటికీ రజక కులస్తులకు మాత్రమే ఈ పండుగ జరుపుకునే సంప్రాదాయం కులవత్తికి ఆధారమైన చాకిరేవు బల్లలకు, బాణలకు, ప్రత్యేక పూజలు నిర్వహించడం పూర్వకాలంగా వస్తోందన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి-ముమ్మిడివరం

పార్టీ ప్రమాద బీమా సహాయ నిధి ద్వారా మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటామని ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు అన్నారు. మండలంలోని అనాతవరం గ్రామానికి చెందిన కొడమంచలి సత్యనారాయణ గత నెలలో ప్రమాదవశాత్తు మృతి చెందాడు. టిడిపి సభ్యత్వం ద్వారా ఆయనకు మంజురైన రూ.2 లక్షల ప్రమాద బీమాను సోమవారం ఎంఎల్‌ఎ క్యాంప్ కార్యాలయంలో ఎంఎల్‌ఎ సుబ్బరాజు ద్వారా మృతుని భార్య మరియమ్మకు బీమా చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కురసాల శివబాబు, గేదెల్లంక నీటిసంఘం అధ్యక్షుడు గుద్దటి జమ్మి, కె.ఏలియా, జె.రాజు, చంటి, సూరిబాబు, రమేష్ పాల్గొన్నారు.

గారపాటికి ఫీల్డ్ అసిస్టెంట్ల సత్కారం

ప్రజాశక్తి - ఆలమూరు

చింతలూరు నీటి సంఘం అధ్యక్షుడు అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరిని మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సమాఖ్య ఆధ్వర్యంలో పెదపళ్లలోని ఆయన నివాసంలో సోమవారం ఘనంగా సత్కరించారు. కాలువల అభివృద్ధి పనులు పూర్తి చేసి సాగునీటి సంఘానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. శివారు ప్రాంతాలకు సైతం సాగునీరును సక్రమంగా అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధ్యక్షుడు శ్రీనివాస్ చర్చించారు. కాలువల్లో పూడికతీత పనుల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు సూరపురెడ్డి విష్ణు, ఇల్లూరి శ్రీనివాస్, అంగర రామకృష్ణ, పంపన కృష్ణవేణి, దీవెన కుమార్, పి.బంగారుబాబు, సుభాష్, వడ్డి సతీష్ కుమార్ పాల్గొన్నారు.

భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన డిఎస్‌పి

ప్రజాశక్తి-రామచంద్రపురం

భద్రతా ఏర్పాట్లు పరిశీలిస్తున్న డిఎస్‌పి రఘువీర్

ద్రాక్షారామ భీమేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలు ఈ నెల ఎనిమిదవ తేదీ నుంచి జరగనున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను డిఎస్‌పి బి.రఘువీర్ సోమవారం పరిశీలించారు. కల్యాణానికి వచ్చే యాత్రికులు, ట్రాఫిక్ సమస్యలు, మొదలైన విషయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట రామచంద్రపురం సిఐ వెంకట నారాయణ, ద్రాక్షారామ ఎస్‌ఐ లక్ష్మణ్ ఉన్నారు.

సత్తెమ్మ తల్లి ఉత్సవాలకు డిఎస్‌పికి ఆహ్వానం

ప్రజాశక్తి-కొత్తపేట

మండలంలోని వాడపాలెంలో సత్తెమ్మతల్లి ఉత్సవాలకు కొత్తపేట డిఎస్‌పి సుంకర మురళీ మోహన్‌ను సత్తెమ్మతల్లి ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం ఆహ్వానించారు. వాడపాలెం గ్రామంలో ప్రతి నాలుగేళ్లకు ఒకసారి నిర్వహించే ఉత్సవాలను ఉత్సవ కమిటీ గ్రామస్తులు సహకారంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి నెల ఒకటవ తేదీ నుంచి ప్రారంభమై 15వ తేదీ వరకు ఈ సంబరాలు జరుగుతాయి. నీ కార్యక్రమంలో చింతపల్లి బాలు, సింగిరెడ్డి గోవింద్ స్వామి, కట్టా శ్రీను, బండారు పెద్ద వెర్రియ్య (చిట్టిబాబు), బండారు రాజేష్, కడియం భాస్కరరావు, గుబ్బల మూర్తి, తమ్మన సాయిప్రసాద్, శ్రీకాకుళపు బంగారంఉన్నారు.

డిఎస్‌పికి పలువురి అభినందన

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేట డిఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన సుంకర మురళీ మోహన్‌ను పలువురు ప్రముఖులు సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోకోఫెడ్ ఛైర్మన్ అరిగెల బలరామమూర్తి, మాజీ జెడ్‌పిటిసి రెడ్డి రామకృష్ణ, రెండు రాష్ట్రాల వినియోగదారుల జెఎసి సభ్యులు సత్తిరాజు, ఆదిత్య కిరణ్, గుబ్బల మూర్తి, తమ్మన సాయి ప్రసాద్, గమిడి శ్రీను, మట్టా బాలు, భీమేశ్వరరావు కొత్తపల్లి సూరిబాబు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

ఉద్రిక్తతల నడుమ వైస్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా

ప్రజాశక్తి - తుని

మున్సిపల్ ఛైర్‌పర్సన్ వద్ద నినాదాలు చేస్తున్న టిడిపి నాయకులు

తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక తీవ్ర ఉద్రిక్తతల నడుమ వాయిదా పడింది. సోమవారం ఉదయం 10 గంటలకు మున్సిపల్ ఛైర్మన్ ఏలూరు సుధారాణి కౌన్సిలర్లతో కలిపి మున్సిపాలిటీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. తుని మున్సిపాలిటీ పరిధిలో 30 మంది కౌన్సిలర్లు వైసిపికి చెందిన వారే ఉన్నారు. వీరు లోనికి వెళ్తండగా టిడిపి నాయకులు అక్కడికి చేరుకుని అడ్డుకున్నారు. వారి తీరుపై ఛైర్మన్ సుధారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైసిపి ఛైర్మన్, కౌన్సిలర్లు నినాదాలు చేశారు. ఇదే సమయంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు వైసిపికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. దీంతో పోలీసులు కలుగజేసుకుని మున్సిపల్ కార్యాలయంలోకి రానివ్వకుండా గేట్లు మూసేశారు. 10 గంటల నుంచి 11 గంటల వరకు గేటుబయటే నిలబెట్టడంతో మున్సిపల్ ఛైర్మన్ సుధారాణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అనంతరం గేట్లు తీశారు. తొలుత టిడిపి నాయకులను లోనికి అనుమతించారు. అనంతరం ఛైర్మన్, కౌన్సిలర్లు లోనికి వెళ్లారు. లోపల కూడా ఇరువురు నినాదాలను చేశారు. పోలీసుల జోక్యంతో పరిస్థితిని చక్కదిద్దారు. కాని ఎన్నికల అధికారులు మాత్రం రాలేదు. నోటీసు బోర్డులో ఎన్నికలు వాయిదా వేసినట్టు అధికారులు ప్రకటించారు.

100 శాతం ఉత్తీర్ణతకు కృషి : డిఇఒ

ప్రజాశక్తి - సామర్లకోట

10వ తరగతి పరీక్షల్లో నూరు శాతం విద్యా ర్థులు ఉత్తమ మార్కు లతో ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని డిఇఒ పి.రమేష్ సూచించారు. సోమవారం పట్టణంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. 10వ తరగతి పాఠ్యాంశాల బోధన ఫలితాలు తీరుపై హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులతో సమీక్షించారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలాగా కృషి చేయాలన్నారు. ప్రతివారం సి, డి గ్రేడ్ విద్యార్థులను గుర్తించి వారి వారి తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి విద్యార్థులు మంచి మార్కులు సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే తెలుగు, ఇంగ్లీష్ చేతిరాత నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. గణితంలో చతుర్విధ ప్రక్రియలైన కూడిక, తీసివేత, గుణకారం, భాగహారం అన్ని ప్రక్రియలను సాధించేలా చూడాలని ఆదేశించారు. మళ్లీ వారాంతంలో పాఠశాల తనిఖీల సమయానికి విద్యార్థుల్లో ప్రగతి, నైపుణ్యత పెంచాలన్నారు. ఈ పర్యటనలో ఎంఇఒలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య, పాఠశాలల హెచ్‌ఎంలు ప్రసూన, తాండ్ర శ్యాంసుందర్ పాల్గొన్నారు.

ముద్రగడ నివాసంపై దాడికి ఖండన

ప్రజాశక్తి - రౌతులపూడి, ఏలేశ్వరం, ప్రత్తిపాడు

మాజీ మంత్రి, వైసిపి నాయకుడు ముద్రగడ పద్మనాభం నివాసంపై ఆదివారం జరిగిన దాడిని వైసిపి నాయకులు ఖండించారు. సోమవారం రౌతులపూడిలో వైసిపి నాయకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి నాయకులకే రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయిందన్నారు. ఇటువంటి దాడులు పునరావృతం అయితే సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి తిరుమల రాయలు, వైసిపి నాయకులు వాసిరెడ్డి జమీల్, వాసిరెడ్డి భాస్కర్‌బాబు, అంకంరెడ్డి సతీష్‌కుమార్, చింతకాయలు వీర వెంకట సత్యనారాయణ, పలువురు సర్పంచులు పాల్గొన్నారు. ఏలేశ్వరంలో వైసిపి నాయకుడు బదిరెడ్డి గోవింద్ నివాసంలో జరిగిన సమావేశంలో వైసిపి నాయకులు ముద్రగడ నివాసంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు బదిరెడ్డి గోవింద్ బాబు, సుంకర రాంబాబు, ఎంపిటిసి సభ్యులు ఇజనగిరి ప్రసాద్, నాయకులు జువ్వెన వీర్రాజు, పైల విజయ్, సిరిపురపు రాజేష్, గోళ్ళ నాగేశ్వరరావు, గొల్లపల్లి కాశీ విశ్వనాథ్, వాగు బలరాం పాల్గొన్నారు. అలాగే కిర్లంపూడిలోని ముద్రగడ ఇంటిపై జరిగిన దాడిని వైసిపి నాయకులు తీవ్రంగా ఖండించారు. వైసిపి నాయకులు యనమల కృష్ణుడు, దవులూరి దొరబాబు, ఆకుల వీర్రాజు, పిల్లి సూర్యప్రకాష్ తదితరులు ముద్రగడను పరామర్శించి సంఘీభావం తెలిపారు. దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.

7న సామూహిక ఎలుకల నిర్మూలన

ప్రజాశక్తి - పిఠాపురం

నియోజకవర్గంలోని పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలాల్లో ఈనెల 7వ తేదీన సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపడుతున్నట్లు వ్యవసాయ శాఖ ఎడిఎ పి.స్వాతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజవర్గంలో రబీ 2024-25 సీజన్‌కు సంబంధించి 17482 హెక్టార్ల పరిధిలో వరి సాగు జరిగిందని, ప్రస్తుతం వరి పంట పిలకలు వేసే దశలో ఉందన్నారు. సామూహిక ఎలుకల నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా 3 మండలాల్లోని అన్ని గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలకు వరి నూకలు, నూనె తీసుకుని వస్తే వ్యవసాయ శాఖ ద్వారా ఉచితంగా సరఫరా చేసే బ్రోమోడయోలోన్‌తో ఎర మందు కలిపి ఇవ్వడమే కాక మందు పెట్టు విధానాన్ని తెలియజేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు.

సాంస్కృతిక ఉద్యమాన్ని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 7న హైదరబాద్‌లో జరిగే సాంస్కృతిక ఉద్యమం 'వేల గొంతులు-లక్షల డప్పులు' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు అనంతరపు రాజు కోరారు. సోమవారం మండలంలోని లింగంపర్తి గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్గీకరణ అంశాన్ని ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి ఎన్నికలకు కూటమి సన్నద్ధం

ఈ నెల 27న నిర్వహించే గ్రాడ్యుయేట్స్ ఎంఎల్‌సి ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపు కోసం టిడిపి నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. సోమవారం పలుచోట్ల సభలు నిర్వహించారు.

ప్రజాశక్తి- యంత్రాంగం

రామచంద్రపురం కూటమి అభ్యర్థి రాజశేఖర్‌ను గెలిపించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కష్ణ పిలుపునిచ్చారు. స్థానిక లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో ఎంఎల్‌సి ఎన్నికలపై కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ నెల 5వ తేదీ వరకు ఓటు నమోదు చేయించాలని సూచించారు. టిడిపి పట్టణ అధ్యక్షులు కడియాల రాఘవన్, కాకినాడ రామారావు, వాసంశెట్టి సత్యం పాల్గొన్నారు.

మామిడికుదురు పాశర్లపూడిలో టిడిపి పార్టీ కార్యాలయాన్ని పి.గన్నవరం నియోజకవర్గ కన్వీనర్ నామన రాంబాబు ప్రారంభించారు. మొల్లేటి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల విస్తత సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో భూపతి రాజు ఈశ్వర్ రాజు వర్మ, సాగి పాపయ్య రాజు, మాజీ జెడ్‌పిటిసి మద్దాల పెదకాపు, బోణం బాబు, నామన నాగేశ్వరరావు, కొమ్ముల నందుబాబు, గంధం భాస్కరరావు, మొల్లేటి పార్వతి పాల్గొన్నారు.

కాట్రేనికోనలో కూటమి నాయకుల సమావేశం నిర్వహించారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో రాజశేఖర్ విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. నాగిడి నాగేశ్వరరావు, ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, ఆకాశం శ్రీనివాస్, వెంట్రు సుధీర్, జంగ శ్రీనివాస్, చికూరుమిల్లి చక్రధర్ పాల్గొన్నారు.

రామచంద్రపురంలో సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సుభాష్

కొత్తపేట వాసంశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన కొత్తపేటలో సోమవారం కాపు కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి - కాజులూరు

దాతలు అందించే స్టడీ మెటీరియల్‌ను వినియోగించుకుని 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కుయ్యేరు జడ్‌పి హెచ్‌ఎం డిడి.ప్రశన్నకుమార్ సూచించారు. సోమవారం మండలంలోని కుయ్యేరు జడ్‌పి ఉన్నత పాఠశాల ఎస్‌ఎంసి ఛైర్మన్ గుర్రాల. శ్రీనివాస్ 10వ తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ ప్రచురించిన మోడల్ పేపర్ పుస్తకాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కుయ్యేరు గ్రామస్తులు నిమ్మన.రాజేష్, బండి.పండు, సిఆర్‌పి చంటిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

అందుబాటులో 8.62 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో ప్రస్తుతం 8,62,719 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. సోమవారం జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో 15 ఓపెన్ సాండ్ రీచ్‌ల్లో నిర్దేశించుకున్న 10,39,350 మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఇసుకకు సంబంధించి 8,62,719 లభ్యత ఉందన్నారు. తీర ప్రాంతం దాటిన ప్రాంతాల్లో 4.20 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉందన్నారు. చట్టబద్ధమైన క్లియరెన్స్ ప్రక్రియలో 57,82,950 మెట్రిక్ టన్నులకు ఫిబ్రవరి 13 నాటికి పబ్లిక్ హియరింగ్ పూర్తి అవుతుందని అధికారులు వెల్లడించారు. మార్గదర్శకాలను అనుసరించి ఈలోగా చట్టబద్ధమైన ప్రక్రియ సమాంతరంగా పూర్తి చేయడానికి చొరవ తీసుకోవాలని సూచించారు. సెమీ మెకనైజ్డ్ విధానంలో ఆరు పాయింట్స్ 1.93 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను కడియం, పెరవలి, నిడదవోలు డ్రాఫ్ట్ మైనింగ్ ప్లాన్ ఆమోదం పొందిన, ఏలూరు మైన్స్ అధికారి ద్వారా ప్రతిపాదించిన వాటిపై దృష్టి సారించాలని ఆదేశించారు. తీర ప్రాంతం దాటి ఉన్న, లోపల ఉన్న రీచ్ ల విషయంలో కూడా మార్గదర్శకాలు, అనుమతుల విషయంలో కమిటీ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో జెసి ఎస్.చిన్నరాముడు, ఆర్‌డిఒ ఆర్.కృష్ణనాయక్, మైన్స్ ఎడి డి.ఫణిభూషణ్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

న్యాయం చేయడంలో అధికారులు విఫలం

ప్రజాశక్తి - రాజానగరం

తనకు న్యాయం చేయడంలో రాజానగరం మండలం అధికార పూర్తిగా విఫలమైందని బాధితుడు మేకల లక్ష్మీపతిరావు అన్నారు. తోకాడ లక్ష్మీపతిరావు ఇంటి ముందు దౌర్జన్యంగా సిమెంట్ బల్లులు వేశారని గత రెండు రోజుల క్రితం ఆందోళన చేశారు. దీనిపై నార్త్ జోన్ డిఎస్‌పి వై.శ్రీకాంత్, ఎంపిడిఒ జెఎ.ఝాన్సీ 3వ తేదీన తొలగిస్తామని హామీ ఇచ్చారు. కాని సోమవారం వీటిని తొలగించలేదు అయితే గ్రామ సచివాలయంలో సిఐ ప్రసన్న వీరయ్య గౌడ్, ఎంపిడిఓ దళితులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాధితుడు లక్ష్మీపతి రావు మాట్లాడుతూ తన ఇంటి ముందు సిమెంట్ బిల్లులు ఎందుకు తొలగించడం లేదు అని ప్రశ్నించాడు. అధికారులు స్వప్రయోజనం కోసం దళితుల మధ్య వివాదం సృష్టిస్తున్నారని అన్నాడు. అర్ధరాత్రి విద్యుత్ తొలగించి అక్రమంగా సిమెంట్ బిల్లులు వేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశాడు. తన ఇంటి ముందు ఉన్న వాటిని తొలగించాలని కోరాడు.

పలువురికి తుమ్మలపల్లి పరామర్శ

ప్రజాశక్తి- గోకవరం

మండలంలో పలువురుని జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్ సోమవారం పరామర్శించారు. తిరుమలయపాలెం గ్రామానికి చెందిన వల్లేపల్లి రమ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాల పాలై ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. వారిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన ఉల్లి మణికంఠ మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట ఎంపిటిసి సభ్యులు సిహెచ్.చక్రరావు, జనపరెడ్డి భాను, జల్లూరి భాను, పిడుగు మణికంఠ, గంటా తేజ, మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను, సూరపురెడ్డి నరేష్, శంక వీరబాబు ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించిన విడిజి.మురళి కలెక్టర్ పి.ప్రశాంతిని సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆమెకు పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్ డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటిఐ చదివిన వారికి నాస్కమ్ ఆధ్వర్యంలో 'ఆర్టిఫిషల్ ఇంటిలెజెన్స్ ఏసెండ్' ప్రోగ్రాంపై శిక్షణ ఇస్తామన్నారు. ఈ శిక్షణలో 30 గంటలు ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ఫండమెంటల్స్‌పై, 70 గంటలు ఎఐ రెడీ కోర్స్‌పై శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ అనంతరం ధృవీకరణ పత్రం కూడా అందిస్తామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు https: naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో 6వతేదీ లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 9988853335, 8712655686, 879 0118349, 8790117279 నెంబర్లను సంప్రదిం చాలన్నారు.

పైపులైన్ కోసం చెట్లు నరికివేత

ప్రజాశక్తి - యానాం

యానాం గోపాల్ నగర్‌లో ప్రజా పనులశాఖ ద్వారా మంచినీటి పైప్ లైన్ నిర్మాణం చేపట్టారు. యానాం-ద్రాక్షారామ రోడ్డు నుంచి గోపాల్ నగర్ ప్రధాన రహదారిలో పైప్‌లైన్ ఏర్పాటు నిమిత్తం రోడ్డు ప్రక్కన అధికారులు మార్కింగ్ వేసి పనులు చేపట్టారు. అయితే గోపాల్ నగర్ రోడ్డు పొడవునా పలు రకాల చెట్లు ఉన్నాయి. ఈ చెట్లు అన్ని మార్కింగ్‌లోకి రావడంతో రెండు రోజులుగా చెట్లను నరికి వేస్తున్నారు. చెట్లు నరికివేతపై పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డులో అసలు చెట్లు లేకుండా పోతున్నాయని, తిరిగి ఈ రోడ్లో చెట్లు పెంచే బాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రశ్నిస్తున్నారు.

మహారాజశ్రీ కాకినాడ 2వ అదనపు సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు.
I.A. 619 Of 2024 in A.S. 6 Of 2023
Between:
గిడ్డి రాజ బాబు ...పిటీషనర్/అప్పిలెంట్
మరియు
కుసుమ జగదీష్ బాబు & 12 అదర్స్ ...ప్రతివాదులు/రెస్పాండెంట్లు
To: 12వ రెస్పాండెంట్/12వ ప్రతివాది:
నల్లమిల్లి లత D/o.లేటు పులగం సత్యనారాయణ రెడ్డి D.No.6-15, కొంకుదురు విలేజ్, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా.
పై నెంబరు కేసులో (అప్పీలులో) లేటు పులగం సత్యనారాయణ రెడ్డి గారి వారసులు అయిన మీకు కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసినప్పటికి మీరు తీసుకుని యుండలేదు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.28-2-2025వ తేదీ నాటికి వాయిదా వేసియున్నారు. ఆ రోజున ఉదయం గం.10-30 ని॥లకు మీరు స్వయంగా గాని మీ ప్లీడరు గారి ద్వారా గాని, హాజరయ్యి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవచ్చును. లేని యెడల పిటషన్లు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)
G.V.కృష్ణప్రకాష్,
డో.నెం. 1-22-14, ప్రకాష్ నిలయం, ప్రకాష్ స్ట్రీట్, శ్రీరామ్ నగర్, కాకినాడ-533003.
సెల్: 98481 62554

మహారాజశ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 54/2023 in O.S. 161/2021
Between:
వాసంశెట్టి బాబూరావు ...DHr/ Plaintiff
AND
వాసంశెట్టి మహాలక్ష్మి @ తాతారావు
మరియు ఇతరులు ...JDR's/ Defendants
To:
JDR No-2: వాసంశెట్టి సూరిబాబు, S/o. అప్పారావు, 45 సం॥లు, వ్యవసాయం, హిందు
శాశ్వత చిరునామా: నక్కుళ్ళమ్మ గుడి వీధి, చర్చ్ సెంటర్, నవకంద్రవాడ విలేజ్, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా.
తాత్కాలికమైన చిరునామా: భారతి మెస్ వారి వీధి, గ్రామ సచివాలయం నెం.1, దుర్గమ్మ గుడి సెంటర్, వలసపాకలు జంక్షన్, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా.
పై నంబరు E.P. లో 2వ JDR అయిన వాసంశెట్టి సూరిబాబు అనే మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సదరు E.P. 54/2023 లో ఎన్నిసార్లు నోటీసులు పంపించినా సదరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఉత్తర్వులు ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, మీరు ది. 28-2-2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమైన ఉన్నచో తెలియజేయవలసిందిగా ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది. మీరు అలా హాజరు కానిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయుచున్నాను.
//By Order of the Hon'ble Prl. Junior Civil Judge Court, Pithapuram//
G.SURYAPRAKASH RAO, Advocate
Pithapuram, Cell: 70128 42337

ప్రకటన
మహారాజశ్రీ తణుకు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ వారి కోర్టులో
O.S.No.433/2023
వాది... స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, సజ్జాపురం represented by its Branch Manager
ప్రతివాది... విట్టా శేష సాయి ప్రశాంతి
To:
Vitta Sesha Sai Prashanti,
W/o. Sudhakar, Door No. 9-14-85/1,
Palla vari street, Near LIC Office,
Kovvur - 534350
ఇందు మూలముగా ప్రతివాదికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు గ్రంధములో మహారాజశ్రీ కోర్టువారి ద్వారా సమను పంపిననూ తీసుకొనక మీరు కాలయాపన చేయుచున్నందున మహారాజశ్రీ కోర్టు వారు ప్రతివాదికి సమనులు అమలు నిమిత్తం పేపరు ప్రకటన ఆర్డరు వేసియున్నారు. కావున ఈ పేపరు ప్రకటన తేదీ నుండి 30 రోజులలోగా పైన తెలిపిన కోర్టు వారి యెదుట స్వయముగా గానీ, అడ్వకేటు వారి ద్వారా గానీ హాజరై తమ అభ్యంతరములు తెలియజేసుకొనవలెను. లేని యెడల పై నెంబరు దావా మీ పరోక్షమందు తీర్మానింపబడునని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.N. Kama Sastri
K. Ravindra
Tanuku Advocates,
Date: 03-02-2025 Tanuku - 534211

మహారాజశ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A. 37/2024 in E.P. 54/2023 in O.S. 161/2021
Between:
వాసంశెట్టి బాబూరావు ...DHr/ Plaintiff
AND
వాసంశెట్టి మహాలక్ష్మి @ తాతారావు
మరియు ఇతరులు ...JDR's/ Defendants
To:
JDR No-2: వాసంశెట్టి సూరిబాబు, S/o. అప్పారావు, 45 సం॥లు, వ్యవసాయం, హిందు
శాశ్వత చిరునామా: నక్కుళ్ళమ్మ గుడి వీధి, చర్చ్ సెంటర్, నవకంద్రవాడ విలేజ్, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా.
తాత్కాలికమైన చిరునామా: భారతి మెస్ వారి వీధి, గ్రామ సచివాలయం నెం.1, దుర్గమ్మ గుడి సెంటర్, వలసపాకలు జంక్షన్, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా.
పై నంబరు E.A. లో 2వ JDR అయిన వాసంశెట్టి సూరిబాబు అనే మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సదరు E.A. 37/2024 లో ఎన్నిసార్లు నోటీసులు పంపించినా సదరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఉత్తర్వులు ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, మీరు ది. 28-2-2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమైన ఉన్నచో తెలియజేయవలసిందిగా ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది. మీరు అలా హాజరు కానిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయుచున్నాను.
//By Order of the Hon'ble Prl. Junior Civil Judge Court, Pithapuram//
G.SURYAPRAKASH RAO, Advocate
Pithapuram, Cell: 70128 42337

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, రామచంద్రపురం
ఐ.పి. నెం. 5/2019
బిట్వీన్:
రెడ్డి రాంబాబు -పిటీషనరు
మరియు
1. వైట్ల వెంకన్నబాబు, S/o. సత్యం, ఫీల్డ్ అసిస్టెంట్, చెల్లూరు షుగర్ ఫ్యాక్టరీ, పానింగిపల్లి గ్రామము, కె.గంగవరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు పరిధి (ఆర్-8)
2. కొరిపల్లి వీర వెంకట సత్యన్నారాయణ మూర్తి, S/o. సత్తియ్య, పాణింగిపల్లి గ్రామం, కె.గంగవరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు పరిధి (ఆర్-11)
-రెస్పాండెంట్లు
సదరు పై నెంబరు గల ఐ.పి.నందు పిటీషనరును దివాలా తీసిన వ్యక్తిగా ప్రకటించమని శ్రీ కోర్టు వారి ముందు పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు పై నెంబరు గల ఐ.పి.లో మీరు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు పబ్లికేసన్ ద్వారా మీకు నోటీసులు ఆర్డరు వేసినారు. సదరు ఐ.పి. 5/2019 వాయిదా ది. 25-2-2025వ తేదీన ఉన్నది. కావున ది. 25-02-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు మీరు గాని, మీ తరపు ప్లీడరు గారు గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మనవి చేసుకొనవలెను. లేని ఎడల సదరు పై నెంబరు గల ఐ.పి. మీ పరోక్షంగా తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
నేతల మోహనరావు
అడ్వకేట్, కొత్తపేట
రామచంద్రాపురం సెల్: 9848973473
తేది: -02-2025 7995189857